క్లుప్తంగా

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ.. సంక్షేమ పథకాలు

గురజాల : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు లభిస్తాయని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. నగర పంచాయతీ పరిధిలో వందమందికి పైగా నూతన పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హత ఉంటే పార్టీలతో పని లేకుండా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు మంజూరు కాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తిపులూరి కోటిరెడ్డి, కౌన్సిలర్‌లు ఇందుకూరి సుబ్బారెడ్డి, కుక్కమూడి అనిల్‌కుమార్, బండి రవికుమార్, జక్కా రమణ, గోళ్ల సైదయ్య, తదితరులున్నారు.

నేడు కన్వీనర్లు, వలంటీర్లతో ఆత్మీయ సమావేశం

మాచవరం: మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో ఆత్మీయ సమావేశం శుక్రవారం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సింగరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

కనకయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

మాచవరం: మాచవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు సంకురాత్రి కనకయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ జంగా కృష్ణమూర్తి సందర్శించి, నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల చెట్టుపై నుంచి కిందపడి గాయపడిన నల్లమేకల మంగారావును పరామర్శించారు. ఆయన వెంట పిడుగురాళ్ల జడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య, మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

ముగ్గుల పోటీలు రేపు

మాచర్ల: పట్టణంలోని 13వ వార్డులో శనివారం మధ్యాహ్నం 3గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు వాసవి క్లబ్ మాచర్ల అధ్యక్షుడు ఓర్సుగంటి చెన్నకేశవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.2వేలు, రెండవ బహుమతి రూ.1,500లు, తృతీయ బహుమతిగా రూ.1000లు విలువైన వెండిగిన్నెలు అందజేయనున్నట్లు వెల్లడించారు. కన్సోలేషన్ బహుమతులను వాసవి క్లబ్ జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, విడేల డెంటల్ క్లినిక్ వైద్యులు, సంధ్యా మ్యాచింగ్ ప్రతినిధులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

రూ.40లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



దాచేపల్లి: నగర పంచాయతీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో సుమారు రూ.40లక్షల నిధులతో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నారు. స్థానిక లైబ్రరీ సెంటర్‌లో, నగర పంచాయతీ కార్యాలయం రోడ్డు, ఎస్‌బీఐ బ్యాంక్ రోడ్డు, బ్రహ్మణ గడ్డ, రెడ్ల బజార్, తిప్పావారి వీధి, ఆర్యవైశ్య కల్యాణ మండపం వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇటీవల నగర పంచాయతీ పరిధిలో పర్యటించిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి దృష్టికి సిమెంట్ రోడ్ల సమస్య ప్రజలు తీసుకొచ్చారు. నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్ బాషా, కమిషనర్ అనిశెట్టి శ్రీ విద్య, డీఈ సత్యనారాయణ తదితరులు సిమెంట్ రోడ్ల పనులు పర్యవేక్షించారు.

వ్యసనాలకు దూరంగా ఉండండి



దుర్గి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని ఎస్ఐ టి.వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే మత్తు పదార్థాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల సిబ్బంది ఎస్ఐ వెంకటరమణను సత్కరించారు. ప్రిన్సిపల్ సీహెచ్ వి.రమణ, ఎన్ఎస్ఎఫ్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆర్‌వీఎస్ ప్రసాద్, వాహిని, బీవీ శేష గిరిరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం.. సీఎం జగన్ ధ్యేయం

- సంక్షేమ పథకాలతో రూ.వేలకోట్లు ప్రజల ఖాతాల్లోకి
- దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ లేని ఘనత
- ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే, నేతలు

మాచర్ల: పేదలు, వృద్ధులు, వితంతువులు ఎవరూ ఇబ్బంది పడకూడదని 62 లక్షల మందికి పైగా ప్రతి నెలా వేల కోట్ల రూపాయలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన 239 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడారు. సామాజిక న్యాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, రైతుభరోసా, ఆసరా, చేయూత వంటి అనేక పథకాలతో ప్రతి పేద కుటుంబానికి మేలు చేస్తున్నారన్నారు. దీనిని సహించలేక ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని ప్రతిరోజూ ఏదో ఒక విధంగా ప్రభుత్వంపై బురద జల్లే పనిలో భాగంగానే ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీఎం జగన్‌కి జనం జేజేలు పలుకుతుంటే దానిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రతిరోజూ ఏదో ఒక సాకుతో నానాయాగి చేస్తున్నాయని మండిపడ్డారు. వీటినన్నింటిని ప్రజలు తిప్పి కొట్టి సీఎం జగన్‌కు జేజేలు పలకాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య వెలుగు సభ్యులైన 3619 మందికి రూ.19.46 కోట్ల నమూనా చెక్కును అందజేశారు. అంతకు ముందు వెల్దుర్తికి చేరుకున్న పీఆర్కేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఎంపీపీ చింతా శివరామయ్య, జడ్పీటీసీ కేతావత్ రూప్లానాయక్, మార్కెట్ యార్డు చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, నూతనంగా బాధ్యతలు స్వీకరించబోయే మార్కెట్ యార్డు చైర్మన్, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు తాడి వెంకటేశ్వరరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, నాయకులు వీరారెడ్డి, మేకల కోటిరెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్‌లు అలుగుమల్లి సంజీవరెడ్డి, రాయంకుల గోపాల్, జిల్లా అధికారి బాలునాయక్, ఎంపీడీఓ డి.ప్రసాద్, ఈఓపీఆర్డీ జవహర్‌లాల్, డీటీ బ్రహ్మయ్య, నాయకులు కేసిరెడ్డి పిచ్చిరెడ్డి, జూలకంటి నాగిరెడ్డి, పులుసు నారాయణరెడ్డి, కేసిరెడ్డి గిరి పాల్గొన్నారు.

మనసుంటే.. మార్గముంటుంది..!



భవ్యకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి(ఫైల్)

దాచేపల్లి : మనసుంటే మార్గముంటుందనేది.. అక్షర సత్యం. సాయం చేయాలనే ఆలోచన, గుణం నాయకుడికి ఉంటే.. కాస్త ఆలస్యమైన బాధితులకు మేలు జరుగుతుంది. దాచేపల్లికి చెందిన లఘునవరపు కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరమ్మ దంపతులది రోజు కూలి కుటుంబం. రెక్కాడితే కానీ వారి డొక్కాడదు. వీరికి భవ్య, నిఖిత నాగవరలక్ష్మి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె భవ్య పుట్టు మూగ, మానసికంగానూ ఎదగలేదు. పాపకు మాటలు తెప్పించేందుకు తమకు చేతనైనంతలో తల్లిదండ్రులు వైద్యం చేయించారు. కానీ మాటలు రాలేదు. ప్రస్తుతం భవ్యకు 14 సంవత్సరాలు. కుమార్తెకు పింఛన్ ఇప్పించాలని గత టీడీపీ ప్రభుత్వంలో వారు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పింఛన్ మంజూరు కాలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ కోసం మళ్లీ దరఖాస్తు చేశారు. నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా భవ్యకు పింఛన్ మంజూరు కోసం సదరం సర్టిఫికెట్ ఇప్పించేందుకు పలుమార్లు క్యాంప్‌కు తీసుకెళ్లారు. రెండుసార్లు వేలిముద్రలు పడకపోవటంతో సర్టిఫికెట్ మంజూరు కాలేదు. మూడవ సారి మంజూరయ్యింది. దివ్యాంగ పింఛన్ కోసం భవ్య దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం మజూరు చేసింది. జనవరిలో రూ.3వేల పింఛన్ నగదును ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేతుల మీదుగా భవ్య అందుకుంది. తన కుమార్తెకు పింఛన్ ఇప్పించమని గత ప్రభుత్వంలో ఎంతమందిని అడిగినా పట్టించుకోలేదని, జగనన్న ప్రభుత్వంలో పింఛన్ మంజూరు కావడం సంతోషంగా ఉందని భవ్య తల్లి వెంకటేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది.

సర్పంచ్‌ల సంఘం కార్యవర్గ సభ్యురాలిగా పుష్పావతి



రెంటచింతల: సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా రెంటచింతల సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం విజయవాడ పట్టణంలోని బసవ పున్నయ్య భవనంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా చిలకలపూడి పాపారావును ఎన్నుకున్నారు.

తవ్వకాలు జరపకుండా చర్యలు

దాచేపల్లి : అటవీ భూముల్లో అక్రమంగా తవ్వకాలు జరపకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ రేంజ్ అధికారి ఆర్.శేఖర్ పేర్కొన్నారు. మండలంలోని శంకరపురం అటవీ ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. కొండపై రంగురాళ్ల కోసం గతంలో తవ్విన గుంతలను పూడ్చివేశారు. రంగు రాళ్ల కోసం తవ్వకాలు జరపకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ భూములను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అటవీ భూములు ప్రకృతి సంపదగా భావించి కాపాడాలని ఆయన చెప్పారు. పోలీసులు, స్థానిక అధికారుల సహకారంతో భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ రేంజ్ అధికారి మురళీకృష్ణ, బీట్ అధికారి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

బెల్లంకొండ: సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎల్.సుధీర్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో కోడి పందేలు నిర్వహించే వారి వివారాలను పోలీసులకు తెలియజేయాలని కోరారు. తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయదలుచుకున్నవారు ముందస్తుగా పంచాయతీ, పోలీసు శాఖల అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. లేకపోతే.. చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

పేదలకు మేలు చేయడమే సీఎం లక్ష్యం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పిన్నెల్లి



గడప గడపకు కార్యక్రమంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 8వ వార్డులో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. 387 కుటుంబాలను ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? లేదా..? అని అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఆర్కే మాట్లాడారు. 99వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళ విభాగం జిల్లా నాయకురాలు బాలమ్మ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, వైస్ చైర్మన్ పి.నరసింహారావు, కౌన్సిలర్లు మాచర్ల చిన్న ఏసోబు, చంద్రకుమార్, పి.సిద్దయ్య, కో–ఆప్షన్ మెంబర్లు అంనతరావమ్మ, యాసిన్, బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జానీ, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు 100వ రోజు గడప గడపకు..

మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వందోరోజు జరగనుందని ఆ పార్టీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 8వ వార్డులో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు



ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న కాపు సంఘం నాయకులు

కారెంపూడి: ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కారెంపూడి కాపు సంఘం నాయకులు గురువారం సన్మానించారు. కారెంపూడిలో కాపు సంఘ కల్యాణ మండపానికి ప్రభుత్వం 40 సెంట్ల స్థలాన్ని కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారు ప్రభుత్వ విప్ రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.20 లక్షలు నిధులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మంజూరు చేయించారని త్వరలో నిర్మాణ పనులు కూడా ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య తెలిపారు. కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ప్రభుత్వ ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. బొమ్మిన హనుమయ్య, కిల్లా కాశి, శ్రీను, కిల్లా చెన్నయ్య, పలిశెట్టి హనుమంతరావు, తోట శ్రీను, రంగా, గొల్లపూడి సుబ్బారావు, పలిశెట్టి వెంకటేశ్వర్లు, మిరియాల పాపారావు, ఇండ్లా మల్లికార్జున, పుట్టా లక్ష్మయ్య, నూనె శ్రీనివాస్, మొహమాటం శివబాబు, సంగినీడి కల్యాణ్ సుమారు 70 మంది ప్రభుత్వ ఎమ్మెల్యే పీఆర్కే, పీవీఆర్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే పిన్నెల్లికి సత్కారం

మాచర్ల: వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు తాడి వెంకటేశ్వరరెడ్డిని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా, మాచర్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ నాయకులు కొత్తమాసు పాండు రంగారావును నియమిస్తూ మార్కెట్ యార్డు శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో నూతనంగా ఎంపికైన వెంకటేశ్వరరెడ్డి, పాండురంగారావు తమ నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సత్కరించారు. గురువారం వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో వందలాది మంది ఉప్పలపాడు గ్రామస్తులు, పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ నాయకులు భారీ స్థాయిలో తరలివచ్చి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా వారిని సత్కరించారు.

ఆర్థిక సాయం.. అభినందనీయం

మాచర్ల రూరల్: ఆర్థిక ఇబ్బందులతో కన్నతల్లిని పోగొట్టుకుని, విద్యకు దూరమవుతున్న బాలుడి విద్యాభివృద్ధికి లక్ష రూపాయలు ఆర్థిక సాయాన్ని పార్టీ నాయకులందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని భైరవునిపాడు గ్రామంలో ఈదర విష్ణువర్ధన్‌రెడ్డికి లక్ష రూపాయలను అందజేసి మాట్లాడారు. బాలుడు విష్ణువర్ధన్‌రెడ్డి తల్లి ఈదర లక్ష్మి తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తండ్రి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రావటం శుభపరిణామమన్నారు. జింకల వెంకటేశ్వర్లు, బోయ మల్లారెడ్డి, బోయ వీరారెడ్డి, గోగిరెడ్డి అచ్చిరెడ్డి, గంటా నాగిరెడ్డి, చిన మల్లయ్య తదితరులున్నారు.

ఉరి వేసుకొని వివాహిత మృతి

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన ఘటన సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. క్రోసూరుకు చెందిన జొన్నలగడ్డ సురేఖ(35)ను సత్తెనపల్లి మండలం నందిగామకు చెందిన జొన్నలగడ్డ సురేష్ వివాహం చేసు కొన్నాడు. వీరికి ముగ్గురు సంతానం. కుటుంబంలో తరచూ అత్త, కోడలు మధ్య వివాదాలు జరుగుతున్నాయి. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి సురేఖ ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

బీసీలకు తగిన ప్రాధాన్యం ఇచ్చినది వైఎస్సార్ సీపీనే

ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

రెంటచింతల: రాష్ట్ర చరిత్రలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇచ్చినది ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. గురువారం స్థానిక ఎంపీపీ దాసరి చౌడేశ్వరి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడానికి సీఎం జగన్ విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన సామాజిక వర్గాలైన బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చి జయహో బీసీ నినాదం చేసిన పార్టీ వైఎస్సార్ సీపీ ఒక్కటేనన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రోత్సహించడంతో రెండుసార్లు గురజాల నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేయడం జరిగిందన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా కూడా రెండుసార్లు వైఎస్ఆర్ అవకాశం కల్పించారన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పిడుగురాళ్ల జడ్పీటీసీ జంగా రామకోటయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు నవులూరి మాధవరెడ్డి, క్వారీ రామారావు, గుండా కిషోర్, సూర్యనారాయణరెడ్డి, పి.కోటేశ్వరావు, మాశెట్టి పుల్లారావు తదితరులున్నారు.

అలా చేస్తే..175 సీట్లు మనవే..!

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల రూరల్: అభివృద్ధి చేస్తామని మాట ఇసేస్తే 151 సీట్లు ఇచ్చారని, నాలుగేళ్ల అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రతి గడపకూ తెలియజేస్తే 2024 లో వైఎస్సార్ సీపీకి 175 సీట్లు రావడం తథ్యమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని అయ్యప్పనగర్ ప్రసన్నాంజనేయ స్వామి కల్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రరాష్ట్రంలో మొట్ట మొదటిగా గురజాల నియోజకవర్గం నుంచే సచివాలయ వ్యవస్థను అమలు చేసినట్లు గుర్తుచేశారు. ఈరోజు వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నదంటే, అది వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మస్థైర్యం, మనోబలమే కారణమన్నారు. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు బాధ్యతగా పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో వలంటీర్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీలు ఇప్పటికే 95 శాతం నెరవేర్చామన్నారు. ఈ విషయం ప్రతి ఇంటికీ తెలియజేస్తే వచ్చే 2024 ఎన్నికల్లో 45 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ మఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వలంటీర్ వ్యవస్థను అవహేళన చేస్తూ మాట్లాడారని, ఈరోజు అదే వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చే నాయకుడు ఒక్కరే ఉంటారని, అలాంటి నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని, అది సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సాతులూరి బాబు, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు తాడికొండ చిన ఆంజినేయుల రెడ్డి , సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గ్రామ ఇన్‌చార్జిలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ–సర్వేను పరిశీలించిన జేసీ శ్యాంప్రసాద్



సర్వే పనులను పరిశీలిస్తున్న జేసీ శ్యాంప్రసాద్

కారెంపూడి: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు – భూ రక్ష పథకం ద్వారా నరమాలపాడు గ్రామంలో జరుగుతున్న భూముల రీ–సర్వేను పల్నాడు జిల్లా జేసీ శ్యాంప్రసాద్ గురువారం పరిశీలించారు. సర్వేను సకాలంలో పూర్తి చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్, సర్వేయర్ సులేమాన్‌ఖాన్‌ల బృందాన్ని జేసీ ఆదేశించారు. గ్రామానికి చెందిన 18 మంది రైతులు తాము సాగు చేసుకుంటున్న 25.56 ఎకరాల వ్యవసాయ భూమిని క్రమబద్ధీకరించాలని చేసుకున్న దరఖాస్తులను జేసీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి వివరాలను నమోదు చేయించారు. అనంతరం గ్రామ శివారులోని వైకుంఠపురం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్ద భోజనం బాగా పెడుతున్నారా లేదా అనే విషయాలపై విద్యార్థులను అడిగారు. డీటీ కీర్తి సుధామాధురి, వీఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

క్రోసూరు ఏడీఏ వి.హనుమంతరావు

బెల్లంకొండ: వరి, మొక్కజొన్న పంటల సాగులో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలని క్రోసూరు ఏడీఏ వి.హనుమంతరావు తెలిపారు. గురువారం మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో రైతులకు సాగు విధానాలపై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ డిప్యూటీ పీడీ రామాంజనేయులు మాట్లాడుతూ వరిలో నారుమడి యాజమాన్యం, చదరపు మీటర్‌లో 44 కుదుళ్లు ఉండేలా నాట్లు వేయాలని, భాస్వరం ఎరువులు, నాట్లు యూరియా చల్లకం, కలుపు యాజమాన్యంపై అవగహన కల్పించారు. ఏడీఏ హనుమంతరావు ఎలుకల నివారణ, మొక్కజొన్నలో యాజమాన్య పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరిముల్లా బాబూజీ, ఏఓ కృష్ణయ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తురకా ఏడుకొండలు, రజని తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి గడపకు 'సంక్షేమం'.. ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



వృద్ధురాలికి సంక్షేమ కరపత్రాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: అర్హత కలిగిన ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాత గణేశునిపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. మూడున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం అందించిన లబ్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. స్థానికంగా గుర్తించిన, ప్రజలు తెలియజేసిన సమస్యలను అక్కడే ఉన్న అధికారులను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి కష్టం ఉన్నా పరిష్కరించగలమన్న నమ్మకాన్ని, ధైర్యాన్ని ముఖ్యమంత్రి ఇచ్చారని తెలిపారు. అందు వల్లే ధైర్యంగా ప్రజలలోకి వెళ్లి సమస్యలు అడిగి మరీ పరిష్కరిస్తున్నామన్నారు. పాత గణేశునిపాడు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న 40కి పైగా సాధువుల కుంటుబాలు తమకు ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్లు లేవని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 40 కుటుంబాలు నివాసం ఉంటున్న స్థలానికి యజమాని అయిన పిడుగురాళ్ల కో–ఆప్షన్ మెంబర్ శెట్టిపల్లి పూర్ణతో మాట్లడారు. సంబంధిత భూమిని త్వరలోనే ఆ 40 కుటంబాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తానని పూర్ణ తెలపటంతో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అభినందించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు పచ్చని గ్రామాల్లో చుచ్చుపెట్టి కార్యకర్తలు కొట్టుకుంటే పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు వీరభద్రుని రామిరెడ్డి, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి అనసూర్య, వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ గండికోట రామ కోటేశ్వరరావు, ఇన్‌చార్జ్ తిమ్మరాజు కోటేశ్వరావు, సర్పంచ్ మేకల వెంకాయమ్మ, ఉప సర్పంచ్ శివ, మాజీ మార్కెట్ యార్డ్ డైరక్టర్ ముద్ద సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సత్కారం



మాచర్ల: బీసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్య, సాహితీ, సేవ రంగాలలో విశేష కృషి చేస్తున్న పట్టణానికి చెందిన డాక్టర్ సాంబెలు శాంతిబాయిని సావిత్రిబాయి పూలే సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు. గురువారం గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆళ్ల వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు శివ పూర్ణయ్య, మేకల సుబ్బారావు, శివనాగేశ్వరరావు శాంతిబాయి సేవలను అభినందించి సత్కరించారు.